# రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి చంద్రబాబు భరోసా

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. గత వైసీపీ పాలనలో రేషన్‌కార్డులు లేక జిల్లావ్యాప్తంగా వేలాదిమంది పేదలు పథకాలకు దూరమయ్యారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి విసిగి పోయారు. వారికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. కొత్త రేషన్ కార్డుల కోసం సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. వచ్చే నెలలో అర్హులకు వాటిని మంజూరు చేయనుంది.

**ఐదేళ్లుగా పథకాలకు దూరం**

వైసీపీ ఐదేళ్ల పాలనలో రేషన్ కార్డులు లేక పేదలు, వృద్ధులు, వితంతువులకు సామాజిక ఫించన్లతోపాటు ప్రభుత్వ పథకాలను పొందలేకపోయారు. ప్రతి దానికీ రేషన్‌కార్డు ప్రామాణికం కావడంతో అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం ఉచితంగా అందించే వైద్యసేవలను కూడా పొందలేకపోయారు. ఇంకోవైపు రేషన్ కార్డుల్లో తప్పుగా నమోదైన పేర్లను మార్చేందుకు కూడా గత వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వారిలో ఆశలు చిగురించాయి. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి సిద్ధమైంది.

**ఇప్పటికే 20వేల మంది దరఖాస్తు**

జిల్లాలో 1,392 రేషన్‌షాపులు ఉండగా వాటి పరి?ధిలో సుమారు 6.68లక్షల కార్డులు ఉన్నాయి. కొత్త వి కోరుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు 20వేల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పుల కోసం వచ్చినవి మరో ఏడెనిమిది వేల వరకూ ఉన్నాయి. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం అటు ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు కొత్త కార్డుల జారీకి నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి సచివాలయాల ద్వారా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు. అనంతరం పరిశీలించి అర్హులను గుర్తిస్తారు. నూతన సంవత్సరంలో అర్హులందరికీ కార్డులు జారీ చేయనున్నారు.

# తెలంగాణలో భారీ ఎన్‌కౌంటర్

అడవిలో అలజడి దండకారణ్యం ఒక్కసారిగా దద్దరిల్లుతోంది.. తుపాకుల మోతలతో రక్తమోడుతోంది. పచ్చని అటవీప్రాంతం ఎరుపెక్కుతోంది. ఇటీవల ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం వరుస ఎన్‌కౌంటర్లతో రక్తసిక్తమయిన విషయం తెలిసిందే.. తాజాగా.. తెలంగాణలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ములుగు జిల్లాలోని చల్పాక సమీప అడవుల్లో మావోయిస్టు %–% గ్రేహౌంబ్స్ బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.. ఈ భారీ ఎన్ కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ పార్టీ కీలక నేత బద్రు ఎన్కౌంటర్‌లో మృతి చెందినట్లు పేర్కొంటున్నారు. ఆయనతోపాటు మృతుల్లో మరికొందరు కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తోంది..

సరిగ్గా వారం రోజుల క్రితం ఇద్దరు ఆదివాసీలను ఇన్ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత్య చేశారు. వారం తిరగకముందే.. ఏడుగురు మావోయిస్టులను ఎన్కౌంటర్ లో చనిపోయారు.. ఆదివాసీల హత్య అనంతరం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు భారీ కూంబింగ్ నిర్వహించారు.. ఈ క్రమంలోనే.. చల్పాక సమీప అడవుల్లో పోలీసు జవాన్లకు.. మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. పోలీసులపైకి కాల్పులు జరపడంతో.. గ్రేహౌండ్స్ బలగాలు తిరిగి కాల్పులు జరిపారు. ఘటనాస్థలంలో రెండు %ూాఖ%–47 రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ హతమైనట్లు తెలిపారు.

**14 ఏళ్ల తర్వాత..**

డిసెంబర్ 2 (రేపటి నుండి) నుంచి 8వ తేదీ వరకు మావోయిస్టు పార్టీ పి.ఎల్.జి.ఏ వారోత్సవాలు నేపథ్యంలో మావోయిస్టులు కీలక భేటీ నిర్వహించారు.. అయితే. ఈ భేటీపై పక్కా సమాచారంతో పోలీసులు చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. 14 సంవత్సరాల తర్వాత వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో అతి పెద్ద ఎన్కౌంటర్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

**చనిపోయినవారి వివరాలు ..**

1. కుర్సం మంగు (35) అలియాస్ భద్రు, అలియాస్ పాపన్న, ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ సెక్రటరీ గా పనిచేస్తున్నాడు.

2. ఎగోలపు మల్లయ్య(43) అలియాస్ మధు, అలియాస్ కమలాకర్, ఏటూరు నాగారం మహదేవ్‌పూర్ కమిటీ సెక్రటరీగా ఉన్నాడు.

3. ముస్సకి దేవల్ (21) అలియాస్ కరుణాకర్, ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ సభ్యుడిగా..

4. ముస్సకి జమున (21) ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ సభ్యురాలిగా ఉన్నారు.

వీరితోపాటు.. 5. జైసింగ్, 6. కిషోర్, 7. కమలేష్, మావోయిస్టు పార్టీ మెంబర్లుగా ఉన్నారు.

# మహా సీఎం రేసు నుంచి తప్పుకున్న ఏక్ నాథ్ షిండే!

మహారాష్ట్ర సీఎం పదవిపై నెలకొన్న ఉత్కంఠ దాదాపు తొలగిపోయినట్టే. తదుపరి ముఖ్యమంత్రి రేసు నుంచి ఏక్ నాథ్ షిండే తప్పుకున్నట్టు ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది! బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా పాటిస్తానని షిండే స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఏక్ నాథ్ షిండే ఆపద్ధర్మ సీఎంగా కొనసాగుతున్నారు. ఇటీవల మహాయుతి కూటమి నేతలు కీలక సమావేశం ఏర్పాటు చేయగా, ఉన్నట్టుండి షిండే అనారోగ్యం పేరిట తన స్వగ్రామం వెళ్లిపోవడంతో ఆ సమావేశం జరగలేదు. దాంతో, సీఎం పదవిపై పీట ముడి పడింది.

ఇవాళ మీడియాతో మాట్లాడిన షిండే.... సీఎం పదవి అంశంపై స్పందించారు. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై రేపు (సోమవారం) నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. "నేను ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట జవదాటనని బేషరతుగా మద్దతు ఇచ్చాను. మహారాష్ట్ర కోసం వారు ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని తెలిపాను" అని షిండే వెల్లడించారు.

అంతేకాదు, షిండే తన అస్వస్థత గురించి తొలిసారిగా మాట్లాడారు. అనారోగ్యం నుంచి కోలుకుం టున్నానని, ప్రస్తుతం తన స్వగ్రామం దరే తాంబ్ లో విశ్రాంతి తీసుకుంటున్నానని చెప్పారు. గత రెండున్నరేళ్లుగా విశ్రాంతి తీసుకోకుండా పనిచేశానని, అందుకే ఇప్పుడు అనారోగ్యానికి గురయ్యానని వివరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. సొంతంగా బీజేపీ 132 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. శివసేన (షిండే) 57 స్థానాలతో సరిపెట్టు కుంది. దాంతో, బీజేపీ నేత, గత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర తదుపరి సీఎం రేసులో ముందు నిలిచారు. ఫడ్నవీస్ నే తదుపరి సీఎం చేయాలన్నది బీజేపీ అధిష్ఠానం నిర్ణయంగా తెలుస్తోంది. ఇప్పుడు షిండే వ్యాఖ్యలతో ఫడ్నవీస్ కు ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్టే భావించాలి. ఏదేమైనా రేపటితో ఈ సస్పెన్స్ కు తెరపడనుంది.

# చెక్ పవర్ రద్దు..

ఉప సర్పంచ్ కు చెక్ పవర్ రద్దు.. ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీకి ఛాన్స్.. కలెక్టర్లకు సర్పంచ్ ను సస్పెండ్ చేసే అధికారం తొలగింపు.. లాంటి అనేక రూల్స్ ను తీసుకురానుంది రేవంత్ సర్కార్. ఈ మేరకు పంచాయతీ రాజ్ చట్టంలో సవరణలు తేవాలని భావిస్తోంది.

తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణకు రేవంత్ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే జనవరిలో షెడ్యూల్ విడుదల చేసి.. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాలన్నది ప్రభుత్వ ప్లాన్ గా తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో సమగ్ర కుటుంబ, రాజకీయ, ఆర్థిక సర్వే కొనసాగుతోంది. ఈ సర్వే పూర్తయిన తర్వాత బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేయనుంది. అయితే గత కేసీఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం.. రెండు టర్మ్ ల వరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను మార్చడం కుదరదు. ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను పెంచాలంటే ఆ చట్టానికి సవరణలు చేయాల్సి ఉంటుంది. కేవలం ఇదొక్కటే కాకుండా గత పంచాయతీ రాజ్ చట్టానికి అనేక మార్పులను చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. పాత పంచాయతీ రాజ్ చట్టానికి ప్రభుత్వం తీసుకురానున్న సవరణల వివరాలు ఇలా ఉన్నాయి.

**ఉప సర్పంచ్ కు చెక్ పవర్ రద్దు..**

గతంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్ ఉండేది. అయితే.. 2018లో బీఆర్ఎస్ సర్కార్ తీసుకువచ్చిన పంచాయతీ రాజ్ చట్టంలో ఆ విధానం రద్దు చేశారు. సెక్రటరీ స్థానంలో ఉప సర్పంచ్ కు జాయింట్ చెక్ పవర్ ఇచ్చారు. అయితే.. ఇలా చేయడం ద్వారా అనేక గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య విభేదాలు తలెత్తుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ ప్రభావం పల్లెల అభివృద్ధిపై పడిందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ సర్పంచ్, సెక్రటరీకి జాయింట్ చెక్ పవర్ ఉండేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

ఇది కూడా చదవండి: %దీఅస్త్ర దీతీఘుఎఱఅస్త్ర%: భారీ ఎన్‌కౌంటర్..ఏడుగురు మావోయిస్టులు మృతి!

**ప్రతీ టర్మ్ లో రిజర్వేషన్లు మారేలా..**

ప్రతీ రెండు టర్మ్ లకు ఒక సారి రిజర్వేషన్లు మార్చేలా గత బీఆర్ఎస్ సర్కార్ చట్టంలో మార్పులు చేసింది. ప్రతీ టర్మ్ కు ఓ సారి రిజర్వేషన్ మారడం ద్వారా ఎన్నికైన వారు సరిగా పని చేయలేకపోతున్నారని అప్పట్లో ప్రభుత్వం చెప్పింది. తమకు మళ్లీ అవకాశం ఉండదని ఎన్నికైన వారు అభివృద్ధిపై శ్రద్ధ పెట్టడం లేదని తెలిపింది. అయితే.. ప్రతీ ఏటా రిజర్వేషన్లు మారేలా సవరణలు తీసుకురావాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

**సర్పంచ్ లకు సస్పెండ్ చేసే అధికారం రద్దు..**

సర్పంచ్ లను సస్పెన్షన్ చేసే అధికారాన్ని గత పంచాయతీ రాజ్ చట్టం కలెక్టర్లకు కల్పించింది. అయితే.. ప్రజలతో ఎన్నికైన వారిని కలెక్టర్లు తొలగించడం ఏంటన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సర్పంచ్ లపై వేటు వేసే అధికారాన్ని కలెక్టర్ల నుంచి తప్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

**ఎంత మంది పిల్లలు ఉన్నా ఓకే..**

పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే పోటీ చేసే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఆ నిబంధనను కూడా సవరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేసే అవకాశాన్ని కల్పించేలా పంచాయతీ రాజ్ చట్టంలో సవరణలు తీసుకురానుంది రేవంత్ సర్కార్.

# 6 అబద్ధాలు, 66 మోసాలు.... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల

### ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్
### ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదన్న కిషన్ రెడ్డి
### కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వెల్లడి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ తాజాగా చార్జిషీట్ విడుదల చేసింది. "కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ: 6 అబద్ధాలు, 66 మోసాలు" పేరుతో ఈ చార్జిషీట్ రూపొందించారు.

దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని ఈ ఏడాది కాలంలో నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కిషన్ రెడ్డి తెలిపారు.

ఏమీ చేయకుండానే, కాంగ్రెస్ జరుపుకుంటున్న విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు. విజయోత్సవాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.



# యాదవుల కార్తీక వనసమారాధన లో పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి

**జగ్గయ్యపేట ప్రతినిధి డిసెంబర్ 1 నంది పత్రిక** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం బలుసుపాడు గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం జగ్గయ్యపేట నియోజకవర్గ యాదవ కార్తీక వనసమారాధన (వన భోజనాలు ) కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలు చేయడం మంచిదని అందరితో కలిసి ఈ కార్యక్రమాలు చేయడం మంచి పరిణామం అన్నారు





**NOTICE "**

I, G. Ravi, s/o G. Venkateswarlu, residing at **H. No. 83/146,** Shareen Nagar, Kallur, Kurnool,

" The original documents related to my land were lost when I visited the Saptagiri Xerox Center near the Kallur MRO Office to make Xerox copies. Unfortunately, my bag containing the documents was lost

**The details of the lost documents are as follows:-**

Survey Number: **367/C1E, C1D, C2, C3-** Document Numbers: **20/1962, 22/1962, 1088/1970, 650/1973, 723/1981, 679/1986, 680/1986, 308/1988**

If anyone finds these documents, please return them to me. A suitable reward will be given to the person who returns the documents.

**Contact:** G. Ravi, **9652827090"83/146,** Shareen Nagar, Kallur, Kurnool,

## ఏపీ వక్ఫ్ బోర్డు రద్దు ..
# ఆదేశాలు జారీ చేసిన సర్కార్

జీవో –47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన జీవోను రద్దు చేస్తూ మైనార్టీ సంక్షేమ శాఖ జీవో–75 జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 21న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

వివిధ రకాల న్యాయపరమైన సమస్యలు తలెత్తిన కారణంగా వక్ఫ్ బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన, వివాదాస్పదమైన జీవోను రద్దు చేస్తూ నూతనంగా జీవో నెంబర్ 75 ను జారీ చేసిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగానే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

## కాకినాడ పోర్టులోకి జర్నలిస్టులనూ అనుమతించలేదు: నాదెండ్ల మనోహర్

ఇందుకోసం పోర్టును గుప్పెట్లో పెట్టుకున్నారని, సామాన్యుల సంగతి పక్కన పెడితే జర్నలిస్టులనూ లోపలికి అనుమతించలేదని మంత్రి చెప్పారు.

ఈమేరకు ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. రేషన్ బియ్యం కోసం ప్రభుత్వం రూ.12,800 కోట్లు ఖర్చు చేస్తోందని, అయితే, కొంతమంది ఈ బియ్యాన్ని పేదలకు చేరనివ్వడంలేదని ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బియ్యం అక్రమ నిల్వలపై ఎక్కడికక్కడ దాడులు చేశామని మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ చివరి వారంలో కాకినాడలోని 13 గిడ్డంగులలో తనిఖీ చేసి 25 వేల టన్నుల రేషన్ బియ్యం నిల్వలను గుర్తించామని తెలిపారు. ఈ విషయంలో కాకినాడ పోర్టుపై ప్రత్యేకంగా దృష్టిపెట్టినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో మిగతా పోర్టుల కంటే కాకినాడ నుంచే గత ఐదేళ్లలో ఎక్కువ ఎగుమతులు జరిగాయని వివరించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరించి కాకినాడ పోర్టుకు చేర్చారని, ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేశారని తెలిపారు.

కీలకమైన ఈ పోర్టులో సెక్యూరిటీ సిబ్బంది కేవలం 20 మంది మాత్రమేనని, అక్రమార్కుల కోసం గత ప్రభుత్వం దేశ భద్రతనూ రిస్క్ లో పెట్టిందని మండిపడ్డారు. కాకినాడ పోర్టు వెనక ఎవరున్నారు.. ఇక్కడ ఏ స్థాయిలో అక్రమార్కులు పాతుకుపోయారో ప్రజలకు తెలియజెప్పేందుకే పోర్టులో తనిఖీలు చేస్తున్నామని మంత్రి వివరించారు. కాకినాడ పోర్టులో స్మగ్లింగ్ మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు.

ఈ పోర్టుకు సంబంధించిన వాస్తవాలు తెలుసుకునేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల స్వయంగా పోర్టులో పర్యటించారని గుర్తుచేశారు. కాగా, కాకినాడ పోర్టులో జరిగిన అక్రమాలపై ద్వారంపూడి, కన్నబాబు గతంలో ఎందుకు మాట్లాడలేదని మంత్రి నాదెండ్ల ప్రశ్నించారు. పోర్టుకు సంబంధించిన ప్రశ్నలకు మాజీ సీఎం జగన్ జవాబు చెప్పాలని మంత్రి నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

## బూడిద తరలింపు వివాదం.. జేసీ అస్మిత్‌రెడ్డిపై చంద్రబాబు ఫైర్

నిన్న అనంతపురం జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమానాశ్రయంలో తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డిని మందలించినట్టు తెలిసింది. వైఎస్సార్ జిల్లాలోని ఆర్టీపీపీ బూడిద తరలింపునకు సంబంధించి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదంలోనే చంద్రబాబు ఇలా ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం.

సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి తప్పితే ఇలా బాహాటంగా గొడవలకు దిగడం ఏంటని ప్రశ్నించినట్టు తెలిసింది. అయితే, కార్యకర్తలకు పనులు అప్పగించేందుకే ఇలా చేస్తున్నట్టు అస్మిత్‌రెడ్డి చెప్పగా, వారి విషయం తాను చూసుకుంటానని, గొడవలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని చంద్రబాబు చెప్పినట్టు సమాచారం.

# అల్లు అర్జున్ గారూ... ఇక మీ సెంటిమెంటే మా సెంటిమెంటు: ఎంపీ బైరెడ్డి శబరి

**ఏపీ ఎన్నికల వేళ నంద్యాల వచ్చిన అల్లు అర్జున్**
**ఆ సెంటిమెంట్ తమకు బాగా వర్కౌట్ అయిందన్న శబరి**
**నంద్యాలలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేసుకోవాలంటూ సలహా**

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఏపీ ఎన్నికల సమయంలో తన మిత్రుడు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రారెడ్డి కోసం నంద్యాల వచ్చిన సంగతి తెలిసిందే. అల్లు అర్జున్ నంద్యాల రాక తీవ్ర వివాదాస్పదమైంది. ఈ వ్యవహారం పోలీసు కేసు, న్యాయస్థానాల్లో పిటిషన్ల వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో, టీడీపీ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"అల్లు అర్జున్ గారూ.... నంద్యాలలో మీరు చేసిన ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారు. నంద్యాలలో మీరు ప్రీ ఎలక్షన్ ఈవెంట్ నిర్వహించినట్టుగానే... ఇక్కడే ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను.

నంద్యాలను సందర్శించాలన్న మీ సెంటిమెంటు మాకు మాత్రం బాగా వర్కౌట్ అయింది. అల్లు అర్జున్ గారూ... ఇప్పుడు మీ సెంటిమెంటే మా సెంటిమెంటు. అంతేకాదు, మీ పుష్ప–2 చిత్రం పాన్ ఇండియా లెవల్లో భారీ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అంటూ బైరెడ్డి శబరి ట్వీట్ చేశారు.

# అసాంఘిక , సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం







## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేడు తెల్లవారు జామున పోలీసు అదికారులు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి నంద్యాల జిల్లాలోని 04 ప్రాంతాలలో అనగా డోన్ సబ్ డివిజన్ అవుకు పోలీసు స్టేషన్ పరిదిలోని కొండమనాయునిపల్లె గ్రామం, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సంజామాల పోలీసు స్టేషన్ పరిదిలోని ఆల్వకొండ గ్రామం, నంద్యాల సబ్ డివిజన్ పాణ్యం పోలీసు స్టేషన్ పరిదిలోని సుగాలిమెట్ట గ్రామం,ఆత్మకూరు సబ్ డివిజన్ వెలుగోడు పోలీసు స్టేషన్ పరిదిలోని రేగడగూడూరు గ్రామంలో ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానితులు, నేరచరిత్ర గలవారు ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన ధృవపత్రాలు లేని సుమారు 31 మోటార్ సైకళ్ళు సుమారు 300 %న్ల్త్ర% బెల్లం 80 లిటర్ల నాటు సారాయి స్వాదినం చేసుకోవడంతో పాటు సుమ్మరు 1000 లీటర్ల బెల్లం ఊటను పారబోయడం జరిగింది.అనంతరం ఆయా గ్రామాలోని నేరచరిత్ర గల వారికి,రౌడీషీటర్లు, సస్పెక్ట్ లకు గ్రామాలలో ఎలాంటి అల్లర్లు ,గొడవలు పాల్పడకుండా ఐకమత్యంతో ఉంటూ సత్ ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కౌన్సి లింగ్ నిర్వహించి, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంటే అటువంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పోలీసు అధికారులు తెలిపారు.ఈ కార్యాక్రమంలో 05 ఇన్స్పెక్టర్ లు,12 మంది సబ్ ఇన్స్పెక్టర్ లు, 100 మంది పోలీసు సిబ్బంది మరియు పోలీసులు పాల్గొన్నారు.

# 3 లక్షల 24 వేలు ఆదాయం వచ్చిందన్న ఆలయ ఈఓ. రామాంజనేయులు.






బేతంచెర్ల డిశంబర్ 1 పల్లె వెలుగు . బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న, లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం, ప్రముఖ వైష్ణవ క్షేత్రం అగు,శ్రీ మద్దిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కొలువై ఉన్న,శ్రీ మద్దిలేటీ స్వామిని, శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవార్లను శనివారం నాడు,సూదుర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచచ్చిదర్శించు కున్నారు. వేకువ జామునుండే భక్తులు గండదీపాలు, పుట్టువెంట్రుకలు, తలనీలాలు, అభిషేఖాలు వంటి మొక్కులు చెల్లించుకున్నారు. తద్వారా శ్రీ స్వామివారి సేవా టికెట్లు, లడ్డు ప్రసాదాలు, రూముల బాడుగలు, తదితర సేవా కార్యక్రమాల ద్వారా,శ్రీ మద్దిలేటీ స్వామి వారికి 3 లక్షల 24 వేల 427 రూపాయలు ఆదాయం సమకూరిందని,ఉప కమిషనర్ %ఢ% శ్రీ మద్దిలేటీ స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు. ఆలయ అర్చకులు దర్శనానికి వచ్చిన భక్తులకు,శ్రీ స్వామి వారి కృపా కటాక్షములకు పాత్రులు ఆగుదురని ఆశీర్వధించి, భక్తులకుశ్రీ స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్తీక మాసం చివరి శనివారం కావడంతో, మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయ పరిసర ప్రాంతమంతయు దీపాల అలంకరణతో శోభాయన మానంగా వెలుగొందింది.

# నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఐ.ఎ.ఎస్



నంద్యాల బ్యూరో. డిసెంబర్ 01 .పల్లె వెలుగు ):ఈ నెల 02వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 02వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీల భారాన్నిప్రభుత్వమే భరించాలి

## సీఐటీయూ డిమాండ్.




వెలుగోడు డిసెంబర్ 1పల్లె వెలుగు విద్యుత్ ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించాలని సిఐటియు వెలుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నిరసన తెలియజేయడం జరిగినది. మహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో జరిగిన సెకి ఒప్పందం వల్ల ప్రజలపై లక్షల కోట్ల భారం పడనుందని టిడిపి ప్రభుత్వం ఎన్నికల సభల్లో కరెంటు చార్జీల భారాన్ని ప్రజలపై మోపమని కరెంటు చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులపై 9412 కోట్ల ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని మోపుతోందని ఈ భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే విధించిన 6029 కోట్ల వసూలు డిసెంబర్ నుండి ప్రజల నుండి వసూలు చేస్తున్నారని మరల ఈ ప్రభుత్వము అదనంగా భారాలు వేయడం దారుణం అన్నారు. ఏపీ ఈ ఆర్ సి కనీసం పబ్లిక్ హియరింగ్ కూడా నిర్వహించకుండా ఏకప క్షంగా ట్రూ ఆఫ్ విధించడం అన్యాయము చట్ట విరుద్ధమని అన్నారు.పారదర్శకత గురించి వినియోగదారుల ప్రయోజ నాలు కాపాడుతామని గొప్పలు చెప్పే పాలకులు ఇలాంటి నిరంకుశ పోకడలకు స్వస్తి చెప్పాలన్నారు. ఆదా నీ కుంభ కోణం వెల్లడైన నేపథ్యంలో అదనపు చార్జీలు కార్పొరేట్ల లాభా పేక్ష కోసమేనని రుజువైందని తెలిపారు. ఈ బారాలను ప్రజలు భరించాల్సిన అవసరం లేదని తెలిపారు.గత ప్రభుత్వం కంటే ప్రజలకు సంక్షేమం అందిస్తామని చెప్పడం అంటే ప్రజల పైన భారాలు వేయడమా అని అన్నారు. నేటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోవడం లేదు. మాటలు ఏమో గొప్పగా ఉన్నాయి ఆచరణ మాత్రం శూన్యం అని తెలిసిపోతుంది. ప్రజల గురించి ప్రజా సంక్షేమం గురించి కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రం ఆలోచన లేదని పేదల సంక్షేమం కన్నా పెద్దవారి సంక్షేమమే ఈ ప్రభుత్వానికి ముఖ్యమైనది అన్నారు.టిడిపి ప్రభుత్వానికి గతంలో ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికే నిత్యవ సర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు భరించ లేనం తగా ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయలు ప్రజల పైనభాలాలు వేయడం కూటమి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వెలు గోడు మండల అధ్యక్షులు నాగమోహన్ సిఐటియు నాయకులు భాష వెంకటయ్య నూరుల్లా వెంకటేశ్వర్లు రామకృష్ణ ఆటో కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కాశీ విశ్వేశ్వర స్వామి కి పుషాభిషేకం



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 .పల్లె వెలుగు : నంద్యాల పట్టణంలోని కోదండ రామాలయం లో భగవత్ సేవ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య కార్తీకమాసం ముగింపొత్సవం లో భాగంగా ప్రప్రథమంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి స్మార్త పండిట్ యాదవల్లి కార్తికేయ శర్మ అర్చకత్వంలో లోకకల్యాణం కోసం శ్రీ రుద్రం పఠనంతో పలు రకాల పూలతో పుషాభిషేకం ఘనంగా నిర్వహించారు.ఉచిత లక్ష కుంకుమార్చన నిర్వహించారు.ఈ విశేష సేవలో భక్తులు భగవత్ సేవ సమాజ్ అధ్యక్షులు సూరయ్య, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 పల్లె వెలుగు :ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ,డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలోడాక్టర్ శారదా భాయ్ డాక్టర్ జఫ్రుల,జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ జిల్లా లెప్రసీ,ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ ఆధ్వర్యం జనరల్ హాస్పిటల్ నుండి సాయిబాబా నగర్ టేక్కే వరకు సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు.

ఈ ర్యాలీ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణనీయ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ ఎన్జీవో లు స్వచ్ఛంద సేవా సంస్థలు నర్సింగ్ స్టూడెంట్స్ లు స్టాఫ్ నర్సులు శాంతిరం జనరల్ హాస్పిటల్ జనరల్ హాస్పిటల్ నర్సింగ్ స్టూడెంట్లు పాల్గొనడం జరిగింది.అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో ఎయిడ్స్ నివారణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు.పలువురి హెచ్ఐవి బాధితులకు న్యూట్రిషన్ ఫుడ్ ను అందజేశారు.



# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం




నంద్యాల రూరల్. డిసెంబర్ 01 పల్లె వెలుగు ):ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక పరివర్తన హెచ్ ఐ వి బాలల కేంద్రంలో, కేంద్రం నిర్వాహకులు అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా నంద్యాల లయన్స్ క్లబ్ తరఫున మాజీ అధ్యక్షులు రాయసం బాబు రావు సౌజన్యంతో కేంద్రంలోని చిన్నారులకు నూతన దుస్తులు అందచేసారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఐ.ఎం.ఎ. రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్, సంయుక్త కార్యదర్శి సందీప్ పాల్గొన్నారు.

# గిరిజన పిల్లలంటే అంత చులకనా

## -గిరిజన టీచర్లపై ప్రభుత్వం మొండి వైఖరి
## ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్
## గిరిజన టీచర్ల స్థానంలో ఆశ్రమ ఉపాధ్యాయులకు తాత్కాలిక బాధ్యత అప్పగిస్తే ఆశ్రమ పిల్లల పరిస్థితి ఏంటి!



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 పల్లె వెలుగు ): రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న గిరిజన పిల్లలు అంటే ఎందుకు చులకనా అంటూ ప్రభుత్వాని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ నిలదీశారు.ఆదివారం జిపిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ

గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యాబోధన అందించాల్సిన ఉపాధ్యాయులే రోడ్డుకెక్కి తమ కడుపు కోత కోసం ప్రభుత్వాన్ని నిలదీసేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు గురుకుల విద్యాలయాల్లోని అవుట్ సోర్సింగ్ టీచర్లపై కూటమి సర్కార్ మొండి వైఖరి చూపిస్తూ వారి సమస్యను అర్థం చేసుకొని సకాలంలో పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో అర్థం కావడం లేదన్నారు. టీచర్లు వారి బ్రతుకు కొరకు రోడ్డున పడితే గిరిజన విద్యార్థులు చదువు కోసం వారి తరగతులు గదుల్లో టీచర్ల కోసం ఎదురుచూపులు చూస్తున్నారని అన్నారు. 15 రోజులుగా రాష్ట్రంలోని టీచర్లు నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే గిరిజన పిల్లల బ్రతుకులు ఏమై పోతాయో అని ప్రభుత్వం ఎందుకు గ్రహించలేకపోతుందని అన్నారు. గిరిజన సంక్షేమ గురుకులాలకు చెందిన 1656 మంది ఔట్సోర్సింగ్ గిరిజన టీచర్లు సమ్మె చేస్తున్నారు వారితో చర్చలు జరిపి సానుకూల పరిష్కార మార్గం చూపించి విరమింప చేయాల్సిన ప్రభుత్వం ఎందుకు విరుద్ధంగా మరింత రెచ్చగొట్టే ధోరణిలో అవలంబిస్తుందని అన్నారు. గిరిజన సంక్షేమ గురుకులాల్లో విధులు నిర్వహించాలని 371 గిరిజన పాఠశాలలకు చెందిన 500 మందికి పైగా టీచర్లకు తాత్కాలిక బాధ్యతలు అప్పగిస్తే ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరి వల్ల గిరిజన సంక్షేమ గురుకులాలతో పాటు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. శాసనమండలిలో ఎమ్మెల్సీలు ఎంత చెప్పినా ఏమాత్రం ప్రభుత్వం పట్టించుకోకపోగా గిరిజన విద్యార్థుల పట్ల కనీసం వారి తరగతులు ఎంతవరకు సిలబస్ పూర్తి అయ్యాయో కూడా తెలియకుండా ప్రవర్తించడం గమనార్థమన్నారు. ఇలాగైతే పదవ తరగతి ఎలా ఉత్తీర్ణత సాధిస్తారు అని ప్రశ్నించారు. ఎలాగైనా సరే ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజు నాయక్ కోరారు. లేనిపక్షంలో విద్యార్థులకు జరిగే నష్టాన్ని పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.

# వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సేంద్రియ వ్యవసాయం చేయండి

## మంగంపల్లిలో సేంద్రియ వ్యవసాయంపై రైతన్నలకు శిక్షణ తరగతులు

సిరివెళ్లన్యూస్: వాతావరణంలో వస్తున్న మార్పులు ఆహార భద్రత ఆరోగ్యం అనేక సవాళ్లకు పరిష్కార వేదికె సేంద్రియ వ్యవసాయమని వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్.పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, డి జి ఎం రాజేష్ కుమార్, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ లు అన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా సంజామల మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో సేంద్రియ వ్యవసాయం సేంద్రియ ఎరువులు వాటి ఉపయోగాలపై రైతన్నలకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా రైతు సోదరులతో వారు మాట్లాడుతూ పంటలలో సేంద్రియ ఎరువులు వాడటం ద్వారానే అధిక దిగుబడులు సాధించవచ్చు అని సూచించారు. రైతులు దుక్కిలో సేంద్రియ ఎరువులు తప్పనిసరిగా వాడాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారానే పంటలను కాపాడుకోవచ్చు అన్నారు.

"వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారి రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యుల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ంఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించి అధిక దిగుబడులు సాధించేందుకు సలహాలు సూచనలు రైతన్నలకు ఇచ్చారుఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వెలుగోడు ఎంపిపిని అదుపులో తీసుకున్న పోలీసులు



వెలుగోడు డిసెంబర్ 1 పల్లె వెలుగు వెలుగోడు వైఎస్ఆర్సిపి ఎంపీపీ, జగదాంబ రైస్ మిల్లు యజమాని లాలం రమేష్ ను ఎస్ఐ విష్ణు నారాయణ అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఆదివారం ఎస్ ఐ విష్ణు నారాయణ మాట్లాడుతూ నవంబర్ 8వ తేదీ జగదాంబ రైస్ మిల్లులో రేషన్ బియ్యం అక్రమ నిల్వలు ఉన్నాయన్న సమాచారంతో తనిఖీలు చేశామన్నారు. ఆరోజు పట్టుబడిన బియ్యం రేషన్ బియ్యం అని రెవెన్యూ వారు నిర్ధారణ చేశారని తెలిపారు. రేషన్ బియ్యం కేసులో వెలుగోడు పోలీస్ స్టేషన్ లో జగదాంబ రైస్ మిల్లు యజమాని లాలం రమేష్ పైన కేసు నమోదు చేశామన్నారు. గతంలో వివిధ కేసులలో నిందితునిపై పలు రకాల కేసులు నమోదు అయినట్లు తెలిపారు. కేవలం నేడు విచారణకు పిలిపించినట్లు తెలిపారు.





# ఘనంగా నారాయణ విద్యాసంస్థలందు మాస్టర్ ఓరేటర్ ప్రోగ్రాం

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 పల్లె వెలుగు** ):నంద్యాల పట్టణం సాయిబాబా నగర్ లో ఉన్న నారాయణ విద్యాసంస్థలందు ఘనంగా మాస్టర్ ఓరేటర్ ప్రోగ్రాం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జోనల్ బ్రాంచ్ లైన నంద్యాల ఈఎన్ సిఎస్ , నంద్యాల ఓఎన్ సిఎస్ , నంద్యాల ఎస్ బిఎన్ , గిద్దలూరు , నందికొట్కూర్ , మార్కాపురం బ్రాంచ్లలో విద్యార్థులకు పోటీలు నిర్వహించగా సెలెక్ట్ అయిన పిల్లలకు ఫైనల్ లెవెల్ కాంపిటేషన్ డిసెంబర్ 1 తేదీన నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో నిష్ణాతులను చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను అభినందించారు . విద్యార్థులు అన్ని స్కిల్స్ లో మన యొక్క ప్రతిభ ప్రదర్శించాలని ప్రోత్సహించారు విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో పాటు చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరి మన్నలను పొందారు ప్రతిభావంతులైన విద్యార్థులకు మంత్రి ఫరూక్ గారు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు , నారాయణ విద్యాసంస్థల ఏజీఎం ప్రశాంత్ గారు బహుమతులు అందించడం జరిగింది . ఈ సందర్భంగా హెూస్ట్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ స్వరూప రాణి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు నారాయణ విద్యాసంస్థలు ఎప్పుడు స్వాగతం పలుకుతూనే ఉంటాయని తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో స్కూలు ఆర్ఐ చంద్రమౌళి , కోఆర్డినేటర్ , ఏవోఎస్ మరియు ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## ప్రాతకోట శివాలయం లో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు / ప్రాతకోట డిసెంబర్ 1 ( పల్లె వెలుగు** పగిడ్యాల మండల పరిధిలోని ప్రాతకోట గ్రామంలో శివాలయం నందు ఆదివారం కార్తిక మాసం చివరి రోజు సందర్భంగా లక్ష బిల్వర్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాల్గొన్నారు. అనంతరం ఆయన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ కాశీనాధ విశ్వేశ్వర ఆశీస్సులను పొందారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం , ఎస్సై తిరుపాలు, పగిడాల టీడీపీ మండల కన్వీనర్ పలు చాని మహేశ్వర్ రెడ్డి,టిడిపి నాయకులు మంద్రా సురేంద్రనాథ్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, గణపురం చంద్రెష్,బిజెపి నాయకులు శంకర్ రెడ్డి, మరియు భక్తాది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితునికి సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు / ఎం గణపురం. డిసెంబర్ 1పల్లె వెలుగు** పగిడాల మండల పరిధిలోని ఎం గణపురం గ్రామానికి చెందిన గోవిందు గారి లక్ష్మి రెడ్డికి సీఎం సహాయనిధి కింద మంజూరైన 68,929 నగదు చెక్కును ఆదివారం బాధితుని స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే గిత్త జయసూర్య తన చేతుల మీదుగా అందించారు. మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోవాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ టి సుబ్రహ్మణ్యం,ఎం గణపురం టిడిపి నాయకులు చంద్రెష్, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, మంద్రా సురేంద్ర నాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, మద్దిలేటి,, బాలకృష్ణ, వేణు, గిరీశ్వర్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక 19వ వార్డు పొన్నాపురం గ్రామంలో కళాకారుడు గోపి తల్లిగారు శంకరమ్మ మరణించడంతో ఆ వార్త తెలుసుకున్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వెంటనే పోన్నాపురం గ్రామానికి చేరుకొని శంకరమ్మ కు నివాళులర్పిస్తూ గోపి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. అలాగే మట్టి ఖర్చుల నిమిత్తం 19 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ మున్నా ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా బాధ్యత గోపి కుటుంబానికి అందించడం జరిగింది .

## నూనెపల్లె శివాలయంలో అన్నాభిషేకం



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 .పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలో ని నూనె పల్లె శివాలయంలో అన్నాభిషేకం ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా పడితులు కుమార్ స్వామి మాట్లాడుతూ నూనె పల్లె శివాలయంలో అన్నాభిషేకం కార్యక్రమం చాలా అద్భుతం గా నిర్వహించడానికి సహకరించిన ఓంకారేశ్వర స్వామి దేవస్థానం ధర్మ కర్త మరియు భక్తులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తపల్లిలో కార్తీక వనభోజన కార్యక్రమం



**కొత్తపల్లి: డిసెంబర్ 1పల్లె వెలుగు** మండల కేంద్రంలో వెలసిన శ్రీ పార్వతీ సమేత తాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం కార్తీకమాసం ముగింపు కార్యక్రమంలో భాగంగా కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు మల్లీకార్జున ఆచారి స్వామివారికి బిందెసేవ, అఖండ జ్యోతి, జలాభిషేకం. పాలాభిషేకం, స్వామి అమ్మవార్లకు మంగళహారతులు వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు భజన భక్త బృందం చే నగర సంకీర్తన, భక్తులు కాయకర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్లకు గ్రామ నలుమూలల పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు, యువతులు భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులకు కాయ. కర్పూరం సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పూజల అనంతరం గ్రామపెద్దలు, ఆలయకమిటీ సభ్యులు. యువకులు ఆలయ ఆవరణలోని ఉసిరి చెట్టుక్రింద పూజా కార్యక్రమాలు చేసి వనభోజన కార్యక్రమం పూర్తిచేశారు.



## కృష్ణా జలాల నుంచి బయల్పడుతున్న సంగమేశ్వరాలయం

**-దర్శనమిస్తున్న ప్రాచీన సంగమేశ్వర ఆలయ శిఖర భాగం**
**-శిఖరానికి ప్రత్యేక పూజలు చేసిన ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ**



**కొత్తపల్లి: డిసెంబర్ 1 పల్లె వెలుగు** పురాతనమైన ప్రాచీన సంగమేశ్వరాలయం కృష్ణాజలాల నుంచి బయల్పడుతుంది. దీంతో కృష్ణాజలాలపై ప్రాచీన సంగమేశ్వరాలయ శిఖర భాగం దర్శనమిస్తున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ఆదివారం 864.90 అడుగులకు చేరుకుంది. దీంతో ఆలయ శిఖరభాగం కృష్ణాజలాలపై భక్తులకు కనువిందు చేస్తుంది. శిఖరానికి ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ కుంకుమార్చన, పుష్పార్చన, మాలాంకరణ, మంగళహారతి వంటి విశేష పూజక్రతువులు నిర్వహించారు.

## సిపిఐ తెలంగాణ రాష్ట సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాల మల్లేష్ ఆకస్మిక మృతి

**-సిపిఐ నంద్యాల జిల్లా సమితి సంతాపం**



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 పల్లె వెలుగు** సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి. ప్రజా ఉద్యమాల నాయకుడు. పోరాటాల యోధుడు కామ్రేడ్ బాల మల్లేష్ ఆకస్మిక మృతి పట్ల నంద్యాల సిపిఐ జిల్లా సమితి సంతాపం వ్యక్తం చేయడం జరిగిందని. విద్యార్థి ఉద్యమంలో. సన్నిహితుడు సహచరుడుగా ఉన్న కామ్రేడ్ బాల మల్లేష్ అకస్మిక మృతి బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రంగనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో అంచులంచెలుగా ఉద్యమాలు నిర్వహిస్తూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉద్యమిస్తున్న ఉద్యమ నాయకుడు కామ్రేడ్ బాల మల్లేష్ అకస్మిక మరణ వార్త తిరుపతి నుండి రామా నాయుడు ఫోన్ చేసి చెప్పినప్పుడు షాక్ కు గురి అయ్యాను. బాల మల్లేష్ విద్యార్థి ఉద్యమం లో పని చేసే టప్పటి నుండి సన్నిహతంగా పనిచేయడం నేను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా.,మర్రి వెంకట స్వామి అధ్యక్షులు గా, రాష్ట్ర సహాయ కార్యదర్శి గా బాల మల్లేష్ రాష్ట్ర కేంద్రం లో పనిచేశాము. అర్హత లేని వారికీ ప్రయివేటు రంగం లో 20మెడికల్, దంత కళాశాలలు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకు నిరసనగా జరిగిన విద్యార్థి, యువజన ఉద్యమం లోను, విద్యార్థులకు క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా జరిగిన విద్యార్థి ఉద్యమాల్లో కలిసి పనిచేసాము. జాతీయ కార్యదర్శి గా రాష్ట్ర కేంద్రం లో ఎం.వీరాంజనేయులు, వెంకట స్వామి,జి. కోటేశ్వరరావు లతో కలిసి పనిచేశాము. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మేము పార్టీ జిల్లా కార్యదర్సులు గా రాష్ట్ర కార్యవర్గం లో పనిచేసాము. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. బాల మల్లేష్ కుమారుని వివాహానికి కూడా హాజరయ్యాను.నేను ఎప్పుడు మాట్లాడినా అన్న గారు అని గౌరవం తో పలకరించేవారు. మంచి వ్యక్తి, కలుపు గోలు తనం, తన అభిప్రాయాల ను సున్నితంగా చెపుతూ అంకిత భావంతో, నిబద్దత తో పార్టీ లో పనిచేశారు. వందన కూడా విద్యార్థి ఉద్యమం లో పనిచేసి వివాహం అనంతరం ఉద్యోగం చేస్తూ కుటుంబ బాధ్యత లు నిర్వహిస్తూ బాల మల్లేష్ కు అండగా వుంది. వీరితో పాటు బాల మల్లేష్ కుటుంబ సభ్యులు, వందన కుటుంబ సభ్యులు కూడా నాకు బాగా పరిచయం. తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తూ,ఇటీవలే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఎన్నికయిన కొద్ది కాలం లోనే మరణించడం చాలా బాధాకరం. ఖమ్మం లో పోటు ప్రసాద్ కూడా నాకన్నా కొద్దిగా సీనియర్. కేవలం వారం లోపే సన్నిహితుల మరణం చాలా విచారకరం.. సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

## ఘనంగా మాజీ కౌన్సిలర్ వాకా శివ శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 01 పల్లె వెలుగు** నంద్యాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ వాకా శివ శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వాకా శివశంకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ . తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ వాకా శివశంకర్ యాదవ్ ని ఎల్లవేళలా గౌరవిస్తుందన్నారు . అలాగే శివ శంకర్ యాదవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అజ్మీర్ , ఇసుక చాంద్ , అలీ , సుబ్రి , కాజా , గోస్పాడు హుస్సేన్ , అడ్వకేట్ మధు , సురేంద్ర గౌడ్ , నాజీర్ , సమీ , జియా తదితరులు పాల్గొన్నారు



# విజయవంతంగా ముగిసిన యస్.జి.యఫ్ అండర్- 14 టేబుల్ టెన్నిస్ క్రీడలు.





## జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ విజయ పతాకం ఎగురవేయాలి :నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి యన్.యం.డి ఫిరోజ్.

నంద్యాల ప్రతినిధి డిసెంబర్ 1 పల్లె వెలుగు

నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి సారధ్యంలో, రాష్ట్ర స్కూల్ గేమ్స్ అధికారి భానుమూర్తి రాజు సూచనలతో శనివారం నుండి నంద్యాల పట్టణంలో స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అండర్ 14 బాల బాలికల రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలు నేటితో విజయవంతంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ , ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టేబుల్ టెన్నిస్ రాష్ట్ర పరిశీలకులు దుర్గా ప్రసాద్, హజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎంపికైనటువంటి ఆంధ్ర ప్రదేశ్ అండర్- 14 టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు గుజరాత్ రాష్ట్రంలోని భావ్ నగర్ లో 2025 జనవరి 02 వ తేదీ నుండి 05 వ తేదీ వరకు జరిగేటటువంటి జాతీయ స్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి క్రీడల విజయవంతం కావడంలో నంద్యాల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అని కొనియాడారు. అనంతరం అతిథులు అండర్-14 టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడల విజయవంతానికి సహకరించిన, రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారికి, జిల్లా విద్యాశాఖ వారికి, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ వారికి, మున్సిపాలిటీ వారికి, పోలీసు శాఖ వారికి , ఆరోగ్య సిబ్బందికి,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి,వ్యాయామ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు ఫిరోజ్ , డాక్టర్ రవి కృష్ణ లను రాష్ట్ర పరిశీలకులు దుర్గా ప్రసాద్ ను ,శాప్ టేబుల్ టెన్నిస్ కోచ్ ముంతాజ్ లను నిర్వాహక కమిటీ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి ,నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర, దండే నాగరాజు ,టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు క్రిష్ణయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు, సోలమన్, రాజశేఖర్, రాజేష్ , దేవేంద్ర ,ఓబులేసు,ముస్త హీర్,సురేష్ నాయుడు ,రాజేష్ ,భరత్ రెడ్డి, షేక్ షావలి, గోపి కృష్ణ నాయక్,చంద్రావతమ్మ, కవిత, రేణుక, శశికళ, భారతి, హమీద,రాణెమ్మ, శివమ్మ ,భూషమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# పుట్టాలమ్మ క్షేత్రం లో ఘనంగా కార్తీక అమావాస్య పూజలు



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 1, పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండల పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుట్టాలమ్మ క్షేత్రం లో కార్తీక అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కార్తీక మాసం చివరి రోజు కావడంతో శ్రీ సుబ్రమణ్య స్వామీ వారికి తెల్లవారుజాము నుంచే భక్తులు విశేష పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు సుబ్బరాయ శర్మ మాట్లాడుతూ కార్తీక మాస బహుళ అమావాస్య కావడం తో సంతాన ప్రధాత అయిన సుబ్రమణ్య స్వామీ ఆడిస్సులు ప్రజలందరికి వుండాలని ఆయన తెలిపారు. ఈ ఒ జయచంద్రారెడ్డి భక్తులకు మౌలిక సదుపాయలు అన్ని కల్పించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అనంత డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 6నజాబు మేళ

## కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి



ఆళ్లగడ్డ : ప్రతినిధి డిసెంబర్ 1 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఈనెల డిసెంబర్ 6న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అనంత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో కళాశాల కరెస్పాండంట్ అనంత రామసుబ్బారెడ్డి తెలిపారు జాబ్ మేళాకు సంబంధించిన ఫ్లైయెర్ ను ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 3 ప్రైవేటు కంపెనీలు అమర రాజా ఎనర్జీ %ఁ% మోబిలిట ఎల్ టి డి ఫ్యూచర్ ప్రాపర్టీ, ఔరోభిందో ఫార్మా (ఏ పి ఎస్ రోల్ )చెందిన ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనుటకు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఇంటర్వ్యూకు పాల్గోనే అభ్యర్థులు రెజ్యూమ్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, విద్యా అర్హత పత్రాలు తీసుకోని రావాలని తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరముల కొరకు 8790895790, 9701303790 నెంబర్లకు లేదా %ఖుఅజూబఅఖుఎ.ఖజూ.న్రశీజ.అఅ% సంప్రదించాలని కోరారు.

# నదీ తీరాలు, శివాలయాల వద్ద విస్తృత బందోబస్తు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్**

**చైన్ స్నాచింగ్స్ జరగకుండా నిఘా ఏర్పాటు చెయ్యాలని, మఫ్టీలో పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**పోలి పాఢ్యమి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ**

విజయనగరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 1 పల్లె వెలుగు

కార్తీక మాసం చివరి రోజైన పోలి పాఢ్యమి సందర్భంగా డిసెంబరు 2న జిల్లా వ్యాప్తంగా నదీ తీరాల్లో, శివాలయాలు వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ డిసెంబరు 1న ఆదేశించారు.కార్తీక మాసం చివరి రోజైన పోలి పాఢ్యమి రోజున పెద్ద సంఖ్యలో భక్తులు నదులు, సముద్ర తీరాల్లో స్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున ఎటువంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.స్నానాలు ఆచరించే ప్రదేశాల్లో భక్తులు నీటిలో మునిగి పోకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన ప్రదేశాల్లో ఈతగాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. శివాలయాలు, నదీ తీరాల్లో భక్తుల వస్తువులు దొంగతనాలకు గురి కాకుండా పెట్రోలింగ్ నిర్వహించే విధంగా పోలీసు సిబ్బందిని నియమించాలన్నారు. చైన్ స్నాచింగ్స్ జరగకుండా మఫ్టీలో పోలీసు సిబ్బందిని నియమించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

పోలి పాఢ్యమి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, చైన్ స్నాచింగ్స్ జరగకుండా భద్రత ఏర్పాట్లను సంబంధిత సిఐలు, డిఎస్పీలు పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలు జారీ చేశారు.



# సిరివెళ్ల సంఘ మండలం హిందూ సమ్మేళనం



పల్లె వెలుగు డిసెంబర్ 1. సిరివెళ్ల లోని శివాలయం నందు హైందవ శంఖారావం గురించి హిందూ బంధువులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెట్ల డాక్టర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాల నిర్వహణ బాధ్యతను హిందూ సమాజానికి అప్పగించాలంటూ లక్షలాది హిందూ బంధువులతో హైందవ శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభ 2025 జనవరి 5వ తారీకు విజయవాడలో జరుగుతుందని హిందూ సంఘటన శక్తిని నిరూపించే ఈ మహా ఉద్యమంలో మనమందరం అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించుకోవాలని హైందవ శంఖారావానికి తరలి రావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బజరంగదళ్ సంయోజక్ రాజశేఖర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ సిరివెళ్ల ప్రకండ సహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి, ఎస్ ఎస్ ఎఫ్ మండల కన్వీనర్ మహేష్, సహ కన్వీనర్ బాల వెంకటరమణ, మహిళ కన్వీనర్ మల్లీశ్వరి, మరియు అతిథులుగా ఆర్యవైశ్య సంఘం గురవయ్య, మరియు యామ శ్రీను, నంద్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుడాక్టర్ రామకృష్ణ, వివిధ గ్రామాల హిందూ సోదరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైందవ శంఖారావానికి ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో హిందూ బంధువులందరూ విజయవాడకు తరలి రావాలని తెలియజేశారు.









# శ్రీశైల దేవస్థానం లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం. డిసెంబర్ 01 పల్లె వెలుగు

శ్రీశైల దేవస్థానం లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఆదివారం అభినందన రుద్ర నాట్యాలయం, ఖమ్మం జిల్లా వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, శివాష్టకం, మూషికవాహన, మహిషాసుర మర్ధిని, శివ తాండవం, శంభో శివ శంభో, ఓం నమ:శివాయ తదితర గీతాలకు, అష్టకాలకు రిధి, వైశాలి, జయకీర్తన, భవిష్య వర్ధిని, ఆరాధ్యశ్రీ, కార్తిక, భాగ్యశ్రీ, నిత్యశ్రీ, యశస్విని తదితరులు నృత్యప్రదర్శన చేశారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.











# అహోబిల క్షేత్రంలో కృష్ణవేణి సంగీత నిరాజనం

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా**

ఆళ్లగడ్డ న్యూస్) దేశంలోనే ప్రముఖ వైష్ణవ అహోబిల పుణ్య క్షేత్రం దిగువ అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లో కృష్ణవేణి సంగీత నిరాజనం అహోబిలంలో ఆదివారం సాయంత్రంకేంద్ర పర్యాటక మరియు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సంగీత నాటక అకాడమీ సంయుక్తంగా మొట్ట మొదటి సారిగా దిగువ అహోబిలంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో విదూషి విద్వన్మణి కుమారి దీపిక వరదరాజన్ గారి చే " కృష్ణవేణి సంగీత నీరాజనం" కార్యక్రమం..నిర్వహించారు.

కృష్ణా నది కు ఉపనదిగా అహోబిలం లో పుట్టిన భవనాశిని నది పురాణ ప్రసిద్ధి చెందిందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా అన్నారు.కృష్ణవేణి సంగీత నీరాజనం కచేరి ఆధ్వర్యంలో విధుషి కుమారి దీపిక వరదరాజన్ %డ%బృందం లో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ అనురాగ్ మీనా,ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిల ప్రియా ,ఆళ్లగడ్డ తాసిల్దార్ రత్నకుమారి,ప్రధానార్చకులు క్రీడాంబి వేణుగోపాలస్వామి,అహోబిలం దేవస్థానం సిఐఓ రామ్మోహన్, టిడిపి ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మహానంది క్షేత్రంలో కాకనూరు పీఠాధిపతి శ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు







### మహానంది క్షేత్రం ఎంతో మహిమాన్వితమైనది

మహానంది డిసెంబర్ 1పల్లె వెలుగు కార్తీకమాసం అమావాస్య ఆదివారం సందర్భంగా శ్రీ గంగా,కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని కాకనూరు శ్రీ శారదా పీఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామి దర్శించుకున్నారు. ముందుగా వీరికి ఆలయ ఎన్.శ్రీనివాస్ రెడ్డి, అధికారులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామివారు స్వామి,అమ్మవార్లను దర్శించుకుని అభిషేకార్చనలు నిర్వహించారు.దర్శనం అనంతరం ఈవో స్వామివారి శేష వస్త్రంతో సత్కరించగా,వేద పండితులు వేద ఆశీర్వాదం నడుమ తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ఆలయానికి ఆలయ ముఖ ద్వారం గోపురానికి మధ్యలో ఉన్న పుష్కరిణి లోనికి స్వచ్ఛమైన నీరు సర్వ వేళలా గోముఖ శిలనుండి ధారావాహకంగా వస్తుంటుందన్నారు.శ్రీ మహానందీశ్వర స్వామివారి లింగం క్రింద నుండి నీరు నిరంతరం ప్రవహిస్తూ ఉంటుందన్నారు.స్వచ్ఛమైన ఎన్నో ఔషధ గుణాలున్న నీరు పుష్కరిణిలోనే బయటకు కనిపిస్తుందన్నారు.రుద్ర గుండం కోనేరు,చిన్న కోనేరులలోని నీరు గోపురం ముందున్న రెండు గుండాల ద్వారా బయటకు పారుతుందన్నారు.ఈ నీరు బయటకు ప్రవహించే మార్గాల అమరిక వలన పుష్కరిణిలో నీరు ఎల్లప్పుడు ఒకే స్థాయిలో నిర్మలంగా,పరిశుభ్రంగా ఉంటుందన్నారు.ఈ నీరు ఎంత స్వచ్ఛంగా వుంటుందంటే నీటిపై కదలిక లేకుంటే నీరున్నట్టే తెలియదు.ఇక్కడి శివలింగం కింది నుంచి ఏడాది పొడవునా ఒకేస్థాయిలో స్వచ్ఛమైన ఔషధ గుణాలున్న నీటి ప్రవాహం కొనసాగుతుంటుందని తెలిపారు.వేసవిలో చల్లగా.. శీతాకాలంలో వెచ్చగా, వానాకాలంలోనూ మలినాల్లేకుండా తేటగా..సూది సైతం స్పష్టంగా కనబడేస్థాయి స్వచ్ఛతతో ఉండటం ఈ నీటి ప్రత్యేక లక్షణం అన్నారు.ఐదున్నర అడుగులు లోతున్నా క్రిందనున్న రూపాయి బిళ్ల చాల స్పష్టంగా కనబడుతుందన్నారు.మహానంది క్షేత్రంలో ఊరే నీరు సుమారు 3000 ఏకరాలకు సాగునీరు అందజేస్తుందని వివరించారు.అలాగే ఆలయాలు ధర్మ ప్రచార కేంద్రాలు వంటివని,సనాతన ధర్మం యొక్క ఉద్దేశము విచారణా తత్వాన్ని ఉత్తేజ పరిచేదిగా ఉండాలే గానీ,మన ఆలోచనలని వేరే వారి మీద రుద్దేలా కాదు.ధర్మో రక్షతి రక్షితః అంటే ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనల్ని కాపాడుతుంది అని అర్థం.ధర్మబద్ధంగా జీవించడం వల్ల జ్ఞానవంతులు అవుతారని,ఆలయాలు క్షేత్రాలు ధర్మానికి వారధి గా ఉండాలని ఆకాంక్షించారు.హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నా తెలపండి మంత్రి సవిత



అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 1 పల్లె వెలుగు

గ్రామాలలో ఏ సమస్యలున్నా తనకు తెలుపాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవిత అన్నారు ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడుతూ

గౌనివారిపల్లి పంచాయతీ ,
మందలపల్లి పంచాయతీ,
గంగంపల్లి పంచాయతీ ,
కరావులపల్లి తాండా

లిగడ్డం తాండా పంచాయతీలోని టిడిపి నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి మంత్రి సవిత చర్చించారు అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు మరింత వేగవంతం చేయాలని నాయకులకు కార్యకర్త లకు రాష్ట్ర మంత్రివ సవిత తెలిపారు.



## హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవద్దు

**ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడి,**
**జీవితకాలం పెంపొందించుకోండి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**
**రోగిని ద్వేషించకూడదు రోగాన్ని మాత్రమే ద్వేషించాలి**
**జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి.**

కర్నూలుపల్లె వెలుగు బ్యూరో......హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని, ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడడం ద్వారా జీవితకాలం పెంపొందించుకోవటంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ డే - 2024 సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ప్రారంభించారు..'టేక్ ది రైట్స్ పాత్' అన్న నినాదంతో ర్యాలీ ని నిర్వహించారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని "హక్కుల మార్గాన్ని అనుసరించండి - నా ఆరోగ్యం, నా హక్కు" అనే నినాదంతో నిర్వహించుకోవడం జరుగుతోందని తెలిపారు. హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ.ఆర్.టి. కేంద్రాలు, లింక్ ఏ.ఆర్.టి. కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందచేయటంతో పాటు, అవసరమైన సీడీ4 మరియు వైరల్ లోడ్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఏ.ఆర్.టి. మందులు క్రమం తప్పకుండా ప్రతిరోజూ వాడాలని, అవగాహనా రాహిత్యంతో సక్రమంగా మందులు వాడని వారి ఇళ్ల వద్దకు క్షేత్ర స్థాయి సిబ్బందిని పంపి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు..

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వ్యక్తులకు కూడా సమాజంలోని ఇతర వ్యక్తుల మాదిరిగా సమాన హక్కులు ఉన్నాయన్నారు.. హెచ్.ఐ.వి. వ్యాధిని దూరం చేయాలని, హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారిని ఆదరించాలని తెలిపారు. సమాజంలో రోగిని ద్వేషించకూడదని రోగాన్ని మాత్రమే ద్వేషించాలని సూచించారు..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.భాస్కర్ మాట్లాడుతూ తల్లి నుండి బిడ్డకు సంక్రమణ, వైరల్ లోడ్ పరీక్షల సేవలకు గుర్తింపుగా మన జిల్లాకు ఉత్తమ సేవల అవార్డు లు లభించాయని తెలిపారు..ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నిర్వహించే అవగాహనా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 15వ తారీకు వరకు కొనసాగుతాయని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారు ఆత్మన్యూనత భావానికి గురి కావలసిన అవసరం లేదని, తెలిసి తెలియక హెచ్.ఐ.వి. బారిన పడినంత మాత్రాన కుంగిపోవలసిన పని లేదని, సమాజంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ అధికారులు కృషి చేస్తారని, అందువల్ల హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారు ధైర్యంగా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో %చీఎవీ ఖామీ% డాక్టర్ ఉమ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, జిల్లా మలేరియా అధికారి నూకరాజు,




%చీజజ% అధికారి లెఫ్టినెంట్ రఘురాం, %చీజజ 3తీస% ఆఫీసర్ గీతాంజిని, %ఋూఋూ% భూపతి, జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం అధికారి వెంకట రత్నం, %చీఎవీ ఋూా% విజయ రాజు, వైద్య, ఆరోగ్య శాఖ %ఞజుమీా% శ్రీనివాసులు, చంద్ర శేఖర్ రెడ్డి, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం %ఞ=ూా% నాగరాజు, ప్రభుత్వ నర్సింగ్ కాలేజి, గీతాంజలి నర్సింగ్ కాలేజి, సిల్వర్ జూబిలీ కాలేజి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజి ఫర్ మెన్, %ఖఎ=% కాలేజి, ఉస్మానియా, శంకరాస్ కాలేజి విద్యార్థులు %చీూా, చీజజ% వాలంటీర్లు, రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం, విజయ మహిళా మండలి, %ూ=జుఋూ, ఎఋూ% స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బేతంచెర్ల లో హైందవ శంఖారావం బహిరంగ సభ.



బేతంచెర్ల డిసెంబర్ 1 పల్లె వెలుగు ఆంధ్ర ప్రదేశ్ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి హై స్కూల్ ఆవరణలో,ఆదివారం హైందవ శంఖారావం బహిరంగ సభ, హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సభకు, బేతంచెర్ల మండల హైందవ శంఖారావం కన్వీ నింగ్ కమిటి ముఖ్యులు కందగడ్డల రామ్మూర్తి, అజయ్, గుండా గోపాల్,మారుతీ శర్మ హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ భారత దేశమునకు స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరములు గడిచి పోయిందన్నారు. అయితే గడిచిపోయిన కాలమంతయు హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించుకునే స్వతంత్రత ఇప్పటి వరకు కూడా రాలేదన్నారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తం చేసి, స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ దార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ, వెంటనే చట్ట సవరణ చేయాలని, విశ్వ హిందూ పరిషత్ ఒక జాతీయ ఉద్యమానికి శ్రీ కారం చుట్టిందనారు. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 30 వతేదీన హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగిస్తూ చట్ట సవరణ చేయాలని కోరుతూ మన దేశం లోని అన్ని రాష్ట్రాల గవర్నర్లకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కనుక 2025 జనవరి నెల 5 వ తేదీన విజయవాడ హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు హిందూ బంధు మిత్రులు అధిక సంఖ్యలో కదలి, బహిరంగ సభలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోఅధిక సంఖ్యలో హిందూ బంధుమిత్రులు పాల్గొన్నారు.



## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసు డ్రోన్ కెమెరాతో నిఘా.

**18 ఒపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు.**

**జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్.**



కర్నూలు పల్లె వెలుగు...జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో నేర నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు.ఈ సంధర్బంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని చెన్నమ్మ సర్కిల్, బళ్ళారి చౌరస్తా, డిమార్ట్ వెనుక వైపు ఉన్న సమస్యాత్మక ప్రదేశాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఉంచారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 18 మందిని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు, కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు కలిసి అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.

( మొత్తం 18 మందిలో ... చెన్నమ్మ సర్కిల్ వద్ద 7 మందిని, కల్లూరు వక్కిలేరు వాగు దగ్గర 11 మందిని అదుపులోకి తీసుకున్నారు.)

చట్టవ్యతిరేక కార్యకలాపాల పై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం పర్యవేక్షణ నిఘా కొనసాగుతుందని పోలీసు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కర్నూలు నాల్గవ పట్టణ ఎస్సై గోపినాథ్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్ పాల్గొన్నారు.



## జాతీయస్థాయిజూనియర్ త్రో బాల్ ఎంపిక పోటీలు

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 1 నంది పత్రిక 34 వ జాతీయ స్థాయి జూనియర్ త్రో బాల్ బాల బాలికల ఎంపిక పోటీలు డిసెంబర్ నెల 3 వ తేదీన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ లోని అనంత డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో చైతన్య పబ్లిక్ స్కూల్ క్రీడా మైదానంలో 34వ జాతీయ స్థాయి ఎంపిక మరియు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఏపీ త్రో బాల్ అసోసియేషన్ సెక్రటరీ స్రవంతి తెలిపారు ఈ ఎంపికలో పాల్గొను బాలబాలికలు పదవ తరగతి జిరాక్స్ లేదా స్టడీ సర్టిఫికెట్ మరియు 50రూపాయలు రుసుము తీసుకోరావాలని ఆర్గనైసింగ్ సెక్రటరీ రమణ పిడి తెలిపారు ఇక్కడ ఎంపిక కాబడిన టీం డిసెంబర్ నెల 9నుంచి 11 వరకు మధ్య ప్రదేశ్ రాష్టమ్ లోని ఇండోర్ నందు జరిగే 34వ జాతీయస్తాయి పోటీలలో పాల్గొంటుందని పేర్కొన్నారు ఇతర వివరాములకు క్రింది నంబరకు ఫోన్ చేయగలరు 9441606090.6301571780

## సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుల శకునాల శివరామకృష్ణ,

### యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా వెంకటేశ్వర్లు ఎంపిక పట్ల హర్షం,

### యాదవ మహాసభ రాయలసీమ జోన్ యువత అధ్యక్షులు శివరామకృష్ణ,



**ఆత్మకూరు డిసెంబర్, 01పల్లె వెలుగు** రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రముఖ బీసీ సంఘం నాయకులు కడియం వెంకటేశ్వర్లు యాదవ్ ను నియమించడంఅభినందనీయమని యాదవ మహాసభ రాయలసీమ జోన్ యువత అధ్యక్షులు శకునాల శివరామకృష్ణ అన్నారు, ఆదివారం నూతనంగా యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికైన కడియం వెంకటేశ్వర్లను శుభాకాంక్షలు తెలుపుతూఘనంగాసన్మానించారు, ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా వెంకటేశ్వర్లు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు, యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన వారి అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి యాదవులంతా రుణపడి ఉంటామని అన్నారు, బిసి సంఘం సీనియర్ నాయకుడిని యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మా ప్రాంతానికి చెందిన నాయకుడిని ఎంపిక చేయడం యాదవులు పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక శ్రద్ధేనని అన్నారు, డైరెక్టర్ ఆధ్వర్యంలో యాదవుల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని యాదవులకు కూటమి ప్రభుత్వ రాకతో మహర్దశ మొదలైంది న్నారు, యాదవుల కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో పోరాటాలు చేసిన సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు డైరెక్టర్ ఎంపిక పట్ల యాదవులంతా హర్ష వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బాలస్వామి యాదవ్, దర్గయ్య యాదవ్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

## ఎయిడ్స్ నిర్మూలన మన చేతిలో ఉంది.

### జిటిఆర్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి ఇంద్రావతి.





**సిరివెళ్లడిసెంబర్1 పల్లె వెలుగు** మండల పరిధిలోని జిటి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవ కార్యక్రమాలను జి టి ఆర్ ఎం కళాశాల ప్రిన్సిపాల్ ఇంద్రావతి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ ఇంద్రావతి మాట్లాడుతూ సురక్షితమైన లైంగిక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎయిడ్స్ వ్యాధికి కార ణమైన హెచ్ఐవి నుండి తప్పించుకోవచ్చు అని అన్నారు. ఎయిడ్స్. పూర్తిగా నిర్మూలించడం మన చేతిలోనే ఉందన్నారు. ఇప్పటికైనా సరైన మందు లేదని నివారణ ఒకటే మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి బాలిన పడినవారు అధైర్య పడకుండా డాక్టర్ సలహ ప్రకారం తగిన మందు లు వాడుతూ ఎప్పటిలాగే జీవించవచ్చునని తెలియ జేశారు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారి మానవ సమాజం నుండి పార తోలెందుకు ఏకైక మార్గం అవగాహన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ లెక్చరర్ గాయత్రి మరియు జువాలజీ లెక్చరర్ రేఖ మరియు అధ్యాపక అధ్యాపకేతరా సిబ్బంది శివప్రసాద్ జి రమేష్ కలసి ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాలను పురస్కరించుకొని విద్యార్థులతో ఎయిడ్స్ అవెర్ నేర్స్ నడక నిర్వహించారు. ఈ సందర్భంగా రంగోలి పోటీలను నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలి...




**ఆత్మకూరు డిసెంబర్ 01 పల్లె వెలుగు** రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలకు స్వయం ప్రతిపత్తికల్పించాలని,దేవాలయాలపై జరుగుతున్న దాడులను అపాలని, హిందూ దేవాలయాలపైజాతీయస్థాయిలో సనాతన ధర్మ బోర్డు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హైందవ శంఖారావం ప్రతినిధులుఎంవేణుగోపాల్,,జి సత్యనారాయణ శర్మ,,బి లక్ష్మీనారాయణ ఆచార్యులు పేర్కొన్నారు, ఆదివారం నాడు సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని జి పుల్లారెడ్డి స్కూల్ నందు మండల స్థాయి హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ఆత్మకురు పట్టణ మరియు గ్రామాలనుంచిఆధ్యాత్మిక,ధార్మిక, అయ్యప్ప భక్తాదులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా హిందూ దేవాలయాల కు సనాతన ధర్మ బోర్డును ఏర్పాటు చేయాలని, అలాగే అన్యాక్రాంతమవుతున్నటువంటి దేవాలయ భూములను కాపాడాలని, అన్ని మతస్తులు ఉండకూడదనేటువంటి ప్రధాన అంశాలతో జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం రాష్ట్రస్థాయిలో నిర్వహించడంజరుగుతున్నదని ప్రతి ఒక్క హిందువు ఈ హైందవ శంఖారావం కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షులు సుదర్శన్ శర్మ, హైందవ శంఖారావం తాలూకా కన్వీనర్ శ్రీ వాసుదేవరెడ్డి, ఆవులరెడ్డిమారంభానుమూర్తి, వినోద్ కుమార్,షేగు కిరణ్ కుమార్, మరియు పట్టణ పుర ప్రముఖులు భీమిశెట్టి కృష్ణమూర్తి, సత్యనారాయణ, విశ్వరూప చారి తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తాదులకు తీర్థ ప్రసాద పంపిణీ జరిగినది.




## వాహన దారులు తప్పని సరిగా రహదారి నిభందనాలను పాటించాలి.

### వాహనాలను తనిఖీ చేసిన సీఐ వెంకటేశ్వర రావు.



**బేతంచెర్ల డిసెంబర్ 1పల్లె వెలుగు** అతివేగంతో వాహనాలు నడుపరాదని, మత్తు పానియాలు సేవించి వాహనాలను నడుపరాదని, టూ వీలర్స్ నడిపేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, పరిమితికి మించి టూ వీలర్స్, మరియు ఆటోలలో ప్రయాణం చేయరాదని రోడ్ భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు లభారిన పడకుండా వాహనాలను, వాహన దారులు వారి వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేరు విధంగా ఆలోచించుకొని వెహికిల్స్ ను నడుప వలెనని ఆది వారం సాయంత్రం బేతంచెర్ల సీఐ వెంకటేశ్వర రావు,ఎస్ఐ. రమేష్ బాబు పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

## ఎయిడ్స్ అంటువ్యాధి కాదు.... అంటించుకునే వ్యాధి,




**ఆత్మకూరు డిసెంబర్ 01 పల్లె వెలుగు** ప్రపంచ దేశాలను వణీ కిస్తున్న ఎయిడ్స్ మహమ్మారి అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు, ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవా న్ని పురస్కరించుకొని మేరీబా స్వచ్ఛంద సంస్థ జుల్ఫికర్ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించగా మారు ఫ్ ఆసియా జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షణికావేశాన్ని కి గుర్తైనా ఎయిడ్స్ బారిన పడి బంగారు లాంటి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు, ఎయిడ్స్ సోకిన రోగులకు ప్రభుత్వ ఉచితంగా మందులు పోషకాహారాన్ని అందిస్తుందని అన్నారు, ఎయిడ్స్ రోగులను ప్రేమతో చూడాలని,విక్షితచూపరాధన్నారు , ఎయిడ్స్ అంటువ్యాధి కాదని చేతులు కలపడం ద్వారా ఒకరి ఒక్కరు తాకడం ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధి కాదని అన్నారు, ఎయిడ్స్ మందు లేదని చికిత్స మాత్రమేనని ఎయిడ్స్ నిర్మూలనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, కండోమ్ లు వాడడం ద్వారా ఎయిడ్స్ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చు న్నారు, ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మించాలన్నదే ప్రభుత్వాల ధ్యేయమని బాధ్యతగా ప్రతి ఒక్కరు ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండి నివారణకు తోడ్పడాలని కోరారు, ఈ కార్యక్రమంలో టీవీ సూపర్వైజర్ కెపి మస్తానయ్య,స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఇస్మాయిల్,లక్ష్మి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు అజరామం ఓం శాంతి సభ్యురాలు పవిత్ర



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 1 పల్లె వెలుగు...** ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు అమోఘమని ఓం శాంతి సభ్యురాలు పవిత్ర తెలిపారు. ఆదివారం పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో ఆమె పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలలో ముందుంది అన్నారు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు కూడా సామాజిక సేవ చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటుందన్నారు మనసు ప్రశాంతంగా ఉంచుకోవడం అనేది అవసరమని మనసు ప్రశాంతంగా ఉంటే సమస్త రోగాలు మాయమైతాయని మానసిక వికాసానికి యోగా అవసరమన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి రత్నరాజు ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి ప్రత్యేకంగా ఓం శాంతి సభ్యులు పాల్గొన్నారు. ముందుగా రోటరీ క్లబ్ సీనియర్లు ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ విశేషాలు తదితర అంశాలను అలాగే ఓం శాంతి వారు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలు నుండి వారు చేస్తున్న యోగా కార్యక్రమాలను గురించి క్షుణ్ణంగా తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి రత్నరాజు అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఓం శాంతి వారు చేస్తున్న కార్యక్రమాల విశిష్టతను వివరించారు. అనంతరం ఇన్నర్ విల్ అధ్యక్షురాలు ఉషారాణి ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి కవిత అనురాధ ఉమామహేశ్వరి అనసూయ విజయ కుటుంబ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ ఓం శాంతి బ్రహ్మకుమారి వారు చేస్తున్న యోగా తదితర అంశాలను క్లుప్తంగా వివరించారు. విన్నర్ విల్ క్లబ్ సభ్యులు అందరూ ఓం శాంతి. సభ్యురాలు పవిత్రను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సీనియర్లు ఫాస్ట్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి పాపిరెడ్డి రామచంద్రారెడ్డి దేవిశెట్టి హరీష్ బాబు, న్యావాది సుబ్బారెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్య బైసాని రవి, మా టీవీ ప్రసాద్ పాల్గొన్నారు.



## అవినీతి సామ్రాట్ బిరుదుతో జగన్ ను సత్కరించాలా

### సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఎద్దేవా



**కర్నూలు పల్లె వెలుగు.....**వైసీపీ అధినేత జగన్ రాష్ట్రానికి ఏం చేశారని ఆయనను సత్కరించి, శాలువా కప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మండిపడ్డారు. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసి తొమ్మిదిసార్లు కరెంటు ఛార్జీలు పెంచినందుకు, ఐదేళ్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినందుకు శాలువా కప్పాలా అని ప్రశ్నించారు. దేశంలోనే అవినీతి సామ్రాట్ అని జగన్కు సన్మానం చేయాలా అంటూ విమర్శించారు. విద్యుత్

వ్యవస్థలను రూ. లక్ష కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టేశారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. జగన్ అవినీతి ఆనాడు రాష్ట్రం దాటితే.. ఇప్పుడు దేశం దాటిందన్నారు. రాష్ట్రం పరువు తీయడమే కాకుండా గొప్పలకు పోతున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తప్పులను కప్పిపుచ్చుకొని అవినీతిని కూడా గొప్పగా చెప్పుకోవడం జగన్కు సాధ్యమని విమర్శించారు.

## మౌలిక వసతుల పనులు వేగం పెంచాలి

### నగర పాలక కమిషనర్ రవీంద్రబాబు



**కర్నూలు పల్లె వెలుగు......**నగరంలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన అభివృద్ధి పనులను జాప్యం లేకుండా, వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదేశించారు. ఆదివారం జోహరపురం అశ్విని హాస్పిటల్ సమీపంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, కల్వర్టు అలాగే రిటైనింగ్ వాల్ను ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా, జాప్యం జరగకుండా క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం డిసెంబర్ 1 పల్లె వెలుగు....**లోకకల్యాణంకోసం దేవస్థానం (01.12.2024) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది.

ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది..అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

## రక్తదానం ప్రాణ దానంతో సమానం

### కర్నూలు కేఫ్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

**కర్నూలు పల్లె వెలుగు.....**అన్ని దానాల్లోకల్లా రక్తదానం మహత్తర పుణ్యకార్యం అని, రక్తదానం ప్రాణ దానంతో సమానమని రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కెజి గోవింద రెడ్డి, సెక్రెటరీ జి శ్రీనివాస్, రోపా అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కర్నూలు నగరంలో తలసేమియా బాధితుల కోసం ఆదివారం ఉదయం ఇండియన్ రెడ్ క్రాస్ వారి సహకారంతో కర్నూలు కేఫ్ ముక్కమల్ల మురళీమోహన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ా% కర్నూలు కేఫ్ వారి బృందం, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం స్ఫూర్తి దాయకమన్నారు. స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 60 యూనిట్స్ రక్తాన్ని దానం చేసిన యువతను అభినందించారు. తలసేమియా, హెచ్ఐవి బాధితులకు, డయాలసిస్ పెసెంట్స్ కు నిరంతరం రక్తం అవసరం అవుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సమయానికి రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నగర అధ్యక్షులు శోభన్ బాబు, వివిధ సంస్థల ప్రతినిధులు గన్నపురెడ్డి. శ్రీనివాస రావు, ఎస్ చంద్రమోహన్, వడ్ల శ్రీకాంత్, బి. శ్రీరాములు, ఎం దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.







# కృష్ణవేణి సంగీత నిరాజనంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గనియ రాజకుమారి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జెసి అనురాగ్ మీనా

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 1 పల్లె వెలుగు**

కేంద్ర పర్యాటక మరియు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం బీ ఆంధ్రప్రదేశ్ పర్యాటక మంత్రిత్వ శాఖ బీ సంగీత నాటక అకాడమీ వారు సంయుక్తంగా మొట్ట మొదటి సారిగా ఆదివారం దిగువ అహోబిలంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో విదూషి విద్వన్మణి కుమారి దీపిక వరదరాజన్ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల జిల్లా కలెక్టర్ గనియ రాజకుమారి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జాయింట్ కలెక్టర్ అనురాగ్ మీనా పాల్గొన్నారు .ఈ సందర్భంగా అక్కడి చేరుకున్న నంద్యాల జిల్లా కలెక్టర్ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు అహోబిలం టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారుఅనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి అమృతవల్లి అమ్మవారిని దర్శించుకున్న వారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఈ కార్యక్రమం అహోబిలంలో జరగడంచాలాసంతోషకరమన్నారు కృష్ణవేణి సంగీత నిరాజ్యం కార్యక్రమం విజయవాడలో 6 నుండి 8 వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొంటారన్నారు

రాష్ట్ర కేంద్ర పర్యాటక శాఖ స్టేట్ వారికి ధన్యవాదాలు గతంలో తాను మంత్రిగా టూరిజం ఉన్న సమయంలో సంస్కృతి భాష నాట్య కళలకు సంబంధించి ప్రజలకే కాక భావితరాల వారికి ఎలా అందించాలన్న సమాచారం ఈ కళల ద్వారా తెలపవచ్చున్నారు

నాట్య కళలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలకు కర్నూల్ లోనే నాట్య సంగీత అకాడమీ ఉందని నంద్యాల జిల్లా ఏర్పాటు తర్వాత మనకు అకాడమీ లేదన్నారు కనుక సంబంధిత అధికారులతో మాట్లాడి మన జిల్లా కలెక్టర్తో మాట్లాడి సంగీత అకాడమీ వచ్చేలాగా కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారుఅహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా తాను మంత్రిగా ఉన్నప్పుడు రోప్ వే మంజూరు చేయించడం జరిగిందన్నారు అయితే గత ప్రభుత్వంలో రోప్ వేన్ ఆపివేశారు మళ్ళీ మన ప్రభుత్వం వచ్చింది కనుక రోప్ వే పునరుద్ధరిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి సీఈఓ రామనాయుడు కౌన్సిలర్ హుస్సేన్ భాష టిడిపి నాయకులు ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.





# చలో విజయవాడ "హైందవ శంఖారావం" సభను విజయవంతం చేద్దాం



**మహానంది డిసెంబర్ 1పల్లె వెలుగు** మన దేవాలయాలను మనమే రక్షించకుందామని నిత్యానంద భారతి స్వామి తెలిపారు.ఆదివారం సాయంత్రం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని రామాలయంలో హైందవ శంఖారావం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలలో అన్యమతస్తులను తొలగించాలని,హిందువులే ఉద్యోగం నిర్వహించాలన్నారు.వచ్చేనెల జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యకరిని మార్తల జనార్దన్ రెడ్డి,జిల్లా సంపర్గ్ ప్రముఖ్ భూమా దస్తగిరి రెడ్డి,వి హెచ్పి ఖండ సేవా సేవా ప్రముఖ మునీశ్వర్ రెడ్డి,ఎస్ ఎస్ ఎఫ్ మండల కన్వీనర్ శ్రీనివాసులు,ఖండ కార్యవహ చిన్న కాశయ్య,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్.



**బేతంచెర్ల డిసెంబర్ 1 పల్లె వెలుగు** ఆదివారం బేతంచెర్ల సీఐ వెంకటేశ్వర రావు మరియు ఎస్ఐ రమేష్ బాబు పోలీస్ స్టేషన్లో మండలంలోని గ్రామాలలో రౌడీ షీటర్లుగా నమోదైన వారిని స్టేషన్ కు పిలుపించుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలలో కక్షలు, కార్పణ్యాలకు దూరంగా,అసాంఘిక కార్య క్రమాలకు స్వస్తి పలికి,ప్రశాంత జీవనం గడపాలని, మంచి ప్రవర్తనను అలవర్చుకొని కుటుంబాలతో సుఖ శాంతులతో జీవనం కొన సాగించాలని,అలా కాకుండా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. పోలీసులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడులు..

**రూ,14,510,,నగదు**

**5,మంది అరెస్టు..**

**పుట్టపర్తి ప్రతినిధి డిసెంబర్ 1 పల్లె వెలుగు** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆదేశాలతో.నల్లచెరువు మండలం పల్లె వాండ్లపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు.పేకాట ఆడుతున్న 5,మందిని అరెస్టు చేయడంతో పాటు రూ,14,510,నగదు స్వాధీనం చేసుకున్నట్లుఎస్పై తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" తాత్కాలిక రద్దు !

## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 1 పల్లె వెలుగు** ఈ నెల 2న (సోమవారం) జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తుఫాన్ కారణంగా సోమవారం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశమున్నందున ప్రజల నుండి వినతులను స్వీకరించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేశామన్నారు.

కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు



**మహానంది డిసెంబర్ 1 పల్లె వెలుగు**



కార్తీక అమావాస్య ఆదివారం చివరిరోజు సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహానందికి తరలివచ్చారు.ఆలయంలోని కోనేరులలో భక్తులు పుణ్యస్నానాలు,ఆచరించి శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ధ్వజస్తంభం,నాగులకట్ట,ఆలయ పరిసరాల్లో భక్తిశ్రద్ధలతో భక్తులు కార్తీక దీపాలు వెలిగిస్తున్నారు.ఉదయం నుంచి ప్రారంభమైన దర్శనం రాత్రి వరకు నిర్విరామంగా కొనసాగింది.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఈఓ మధు,అధికారులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్

**మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ**

**ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం**

**ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని ప్రజలకు సీఎం విన్నపం**



**అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 1పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఐ వి ఆర్ ఎస్ వి ఇంట్రాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ ఐ వి ఆర్ ఎస్ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్దిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా.....దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకోనున్నారు.

**పౌర సేవలపైనా అభిప్రాయ సేకరణ**

పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. నేరుగా ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఇలా ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్ కాల్స్ కు ప్రజలు ఒపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్ కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి ప్రజలు తమ వంతుగా సహకరించాలని...మంచి పాలనకు, నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఐవిఆర్ఎస్ విధానం ద్వారా వచ్చే ఖచ్చితమైన అభిప్రాయాల ద్వారా గతంలో మంచి ఫలితాలు సాధించిన సందర్భాలు ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఖరారు విషయంలో చంద్రబాబు ఇదే విధానాన్ని పాటించారు. అలాగే విజయవాడ వరదల సమయంలో ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే సాయంపైనా కాల్స్ ద్వారా సమాచారం తీసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో దీన్ని విరివిగా వాడేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.

# నిత్యాన్నదాన పథకంకు రూ.10,430 విరాళం

**మహానంది డిసెంబర్ 1పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలో అమలవుతున్న శ్రీ మహానందీశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి భక్తుడు విరాళం అందించారు.గోదావరి జిల్లా కోటిపల్లి,కి చెందిన కోడి శ్రీధర్ ఘనపాఠీ,సంధ్యారాణి దంపతులు నిత్యాన్నదాన పథకమునకు 10,430/- రూపాయలు ఆలయ ఏఈఓ మధుకు భక్తితో అందజేశారు.దాతను ఏఈఓ అభినందించి,అన్నదాన బాండు అందజేశారు.